# విలువేముంది!

రంభా పరీరంభాన్వేషకులైన ఋషులన్నారా మాట. చతుర్వేద పారాయణులూ, గోఘృతౌనిల సంతుష్ట యజ్ఞా క్రతు నిష్ఠులైన సోమయాజులూ అన్నారా మాట.

భువన భవనాన్ని భూకంపంలా కదిలించగల ఆ మాట.

మొదట అమ్మ నోటి వెంట వెలువడ్డ ఆ మాట, జీవితాంతం వెంటాడ గలదనీ,భయంకరమైనదనీ అప్పుడు తెలియదు.

ప్రొద్దువాలుతున్న నీరెండలో తుమ్మెదలు పూలనొదలి వెళ్ళే వేళ, పక్షులు రెక్కలాడించి గుంపుగా ఎగిరి ఆకాశం కుంకుమాగ్నిలా ఎర్రబడేవేళ అన్న ఆ మాట అంత బలీయమైనదని అప్పుడనుకోలేదు

దీపం పెట్టకముందు గువ్వను చూపిస్తూ పాలబువ్వ పెట్టే అమ్మ నెలవంక చూపుతూ కలకండలాంటి పాట పాడే అమ్మ ఆ రోజు దిగులుగా వుంది. ఆ రోజునే కాదు, చెల్లాయి కన్ను తెరచి అమ్మను గుర్తుపట్టినప్పటి మాట.

శైలా బాలా లాలీ...
చంద్రముఖీ లాలీ...
నీలాలకా లాలీ...
కాలీ సతీ లాలీ...

ఆ నిశ్శబ్ద వాతావరణంలో అమ్మ గొంతుక చిత్రంగా ధ్వనిస్తూ అక్కడి ప్రదేశమంతా నిండిపో తున్న ఆ సమయంలో హఠాత్తుగా అమ్మ పాట ఆగిపోయింది.

అమ్మ భుజం పైన చెల్లాయి... నల్లటి జుట్టు, గుండ్రటి పాల బుగ్గల మీద అగరుచుక్క బొట్టు, సన్నటి కాటుకని ముఖమంతా చేసుకున్న చిన్నచిన్న పిడికిళ్ళు.

ఊయలలో నెమ్మదిగా పడుకోబెట్టింది చెల్లాయి ని.


ఉలిక్కిపడింది అది.

జోకొట్టింది కంగారుగా అమ్మ.



ఆరోజే సరళ నన్ను వంటరిదాన్నిచేసి వెళ్ళిపో యింది. మరొక్కసారి నేను నేనుగా మిగిలిపో యాను. స్కూలు నుంచి తిరిగివచ్చి సంచి బల్లమీద పెడుతుంటే ఇంటి ముందు కలకలం

## జన్మదిన సంచిక పోటీలో బహుమతి



అప్పుడు చూసేను.

నెప్పటి, తెల్లటి ఆమె కన్నీరు.

కదలి కడుపులో బడబాగ్నిలా హిమనగరంలో అగ్నిలా ఆమె కళ్ళు మండుతున్నాయి.

ఎందుకని అడిగే వయస్సు కాదు.

ఓదార్చే వరసా కాదు.

"అమ్మా చెల్లాయి ఎంత బాగుందో"

అప్పుడు విన్నాను ఆమాట.

నాకు ఇద్దరు అక్కలు. హైస్కూల్‌కు వెళుతున్నారు. ఇద్దరు ఏదో దానికి జగడాలాడుకోవడమే.

నేనే అమ్మ కొంగు పట్టుకుని వుండేవాడిని. చెల్లాయిని చూసి అమ్మ ఏదోగొణుక్కునేది.

నా మనస్సు ఆమెను చూసి బరువెక్కిపోయేది

నాన్న ఎప్పుడో రాత్రి వచ్చేవాడు.

కరివేరు పువ్వులాంటి ఆ కళ్ళలోకి చూసేదాన్ని కాదు. నన్ను చూడగానే కాకపువ్వు పత్తుల్లాంటి ఆ కళ్ళు టపాకాయల్లా పేలేవి.

ముద్దులొలికే చెల్లాయిని ఆయనెన్నెడూ ముట్టుకోలేదు.

ముసురు పట్టి, విసుళ్ళు విసిరి, వుసుళ్ళ గుంపులను రెచ్చగొట్టి ఏడిపించి, ఏరులా పారి, వుప్పొంగి నీరసించి వానాకాలం అడుగంటిపోయింది. చిరుచలి మొదలయింది. కుంపటి, బొగ్గులు వెతుక్కునే రోజులు వచ్చాయి.

పగలంతా మేను వాల్చని అమ్మ, ఉదయము, సాయంత్రమూ నులకమంచంలో పొదనుండి లేవడంలేదు. అక్కలిద్దరు వంతులేసుకుని జగడాలతో ఏదోవండి పడేసేవారు. నాకు పాలబువ్వాలేదు. చెల్లాయికి పాలూలేవు.

మన్నటి లేతబుగ్గల పాపాయి వాడిన మొగ్గలా అయింది. ఏడుస్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి వాది. ఇంట్లో నేనూ కుక్కి మంచంలో అమ్మా, గుక్కపట్టి ఏడుస్తూ నిద్రపోతూ చెల్లాయి.

ఓరోజు నాన్న ఓ నడివయస్సావిడను ఇంటికి తెచ్చాడు.

"మీ అత్తయ్య" అన్నాడు.

తెల్లటి బట్ట కట్టుకుంది. ముసుగువేసుకుంది. జాకెట్టు లేదు.

వచ్చినప్పటి నుంచి ఏదో పని చేస్తూ వుండేది. నీరసించి పోయిన అమ్మ ముఖంలో మొదటిసారి

## కోసం ఎన్నికయిన కథ

నవ్వు కనబడింది.

"వదినా" అంది

"ఇంక నాకేమైనా ఫర్వాలేదు. ఇక ఈ పసివెధవల బాధ్యత నీదే"

"అదేమిటమ్మా ఇప్పుడేమయిందని. నువ్వు మళ్ళీ లేస్తావు. నీ సంసారం నువ్వు చేసుకుంటావు. పిడికెడు మెతుకుల కోసం ఇల్లిల్లూ తిరిగే దౌర్భాగ్యపు ముండని అయినా..."

మళ్ళీ అదేమాట.

ఈసారి మా అత్తయ్యనోటివెంట

ఆ మాట వినగానే దిగులుగా అనిపించింది.

నాన్న వచ్చి ఒక్కసారి అమ్మ పడుకున్న కుక్కి మంచంపైపు చూసి ముఖం తిప్పుకునేవాడు.

రోజుకో, వారానికో మా ఊరు డాక్టర్ వచ్చి మెకానికల్‌గాచూసి కొన్ని మాత్రలిచ్చి వెళ్ళేవాడు.

పలి రానురాను ముదురుతోంది.

దీర్ఘ రాత్రులు, చలనంలేని పగళ్ళు.

రోజూ అమ్మ మంచం ముందు కూర్చుని తదేకంగా చూస్తూ వుండిపోయేదాన్ని.

"ఏమ్మా. ఇలా కూచుంటే ఎల్లా స్కూలు లేదా" అత్తయ్య అడిగేది.

ఆ మాటకు మౌనమే నా సమాధానం.

చిక్కి శల్యమవుతున్న అమ్మ శరీరం. శిథిల భవనంలా, దీనంగా పక్కనే గొంతు చించుకుని గోల చేసే చెల్లాయి.

అమ్మకు వినబడడంలేదా.

అమ్మ కళ్ళల్లోకి చూసాను.


మినుకు మినుకు మంటూన్న తుపానులో దీపంలా మండుటెండలో దిగుడుబావిలో అడుగంటిన నీరులా.

అక్కడే నిద్రపోయాను.

తెల్లవారలేదు. చీకట్లు వున్నాయి. ఇల్లు ఎ సిరిపో యేలా అరిచింది అత్త.

"సీతమ్మా మమ్మల్ని అన్యాయం చేసేసేవా" ఉలిక్కిపడి లేచాను.

నాన్న వచ్చి మౌనంగా నిలబడ్డాడు.



ప్రేయుడు

శ్రీమా...మా నాన్న నాకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నాడు. తెలుసా? కంగారుగా చెప్పింది లత.

నాకు తెలీకపోవడమేంటి? ఆయన కు ఆ సంగో ఇచ్చింది నేనేగా ?!?

—కొట్యాం వెంకటరెడ్డి (రాజువిప్పర్రు)

గొంతు చించుకుని ఏడ్చే చెల్లాయినోరు మెదప లేదు.

"రామ రామ పిల్లా తల్లీ ఇద్దరూ ఒకేసారి పోయారు" ఎవరో అన్నారు.

"గుడ్డిలో మెల్ల మంచిదయింది..." అన్నారు.

మళ్ళీ అదే మాట. కొరడాతో కొట్టినట్లు ఉలిక్కిపడ్డాను.

అక్కలిద్దరూ అమ్మను పట్టుకుని ఏడ్చారు.

ఓ మూల నిలబడి అంతా చూస్తున్నాను.

అప్పుడునాకు అర్థం కాలేదు.

"అమ్మను ఎక్కడికి తీసుకెళ్తున్నారు అత్తయ్యా" అడిగాను.

ఆవిడ నాకేసి పరీక్షగా చూసి "నీదో మాలోకం మీ అమ్మ దేవుడి దగ్గరకు వెడుతుందంటే నమ్మేవయస్సు కాదు. అలాఅని నిజమూ చెప్పలేను. తల్లీ! నీకు అన్యాయం జరిగిందమ్మా. పెద్ద పిల్లలు ఎలాగోలా మరచిపోతారు. పసిది తల్లికి తోడుగా వెళ్ళిపోయింది. నీదే వంటరి బతుకు"

నాది వంటరి బతుకా?

అప్పుడే నాకు సరళ పరిచయమయింది.

మా అక్క వయస్సు వుంటుంది.

"పాపా రా నే చెప్తా" అని తీసుకువెళ్ళింది.

మా ప్రక్క ఇంట్లోనే వుంటుంది సరళ.

సాయంత్రం అందరూ తిరిగొచ్చారు. విచారం మాస్క్ తీసేసారు.

ఏదో భారం తీసేసినట్లు అంతా లాపీగా వున్నారు.

"వంటలు కానివ్వండమ్మా! పిల్లలు మాడిపో తున్నారు"అన్నారెవరో.

నాకు తెలుసు. అక్కడ పిల్లలెవ్వరూ లేరు.నేను తప్ప నాకు ఆకలేలేదు.

బోసిగావున్న గది. ఆ గదిలో నులక మంచం. అందంగా వుండేఅమ్మ చిక్కి శల్యమవడం, మొగ్గలాంటి చెల్లాయి ఏడ్చి ఏడ్చి మూగబోవడం ఇవే ఈ జ్ఞాపకాలే నాకు ఆహారమూ, నీరూను.

పదిరోజులు గడవకముందే గుమ్మంలో కూర్చు

## ఈ కథలపోటీకి మీరే న్యాయనిర్ణేతలు



"కథల పోటీ ప్రచురణల విషయంలో ఈసారి సరికొత్త పద్ధతి అవలంబించాలని నిర్ణయించుకున్నాము. కథల పోటీలో ఫైనల్‌గా వచ్చిన ఏడు కథలను వరసగా ప్రచురిస్తాము. ఈ కథలన్నీ చదివి ఒకటి, రెండు, మూడు, నాలుగు బహుమతులు, మరో మూడు కన్సొలేషన్ బహుమతులకు అర్హమైన కథలను మీరే ఎంపిక చేయండి. (వివరివారం ఇచ్చిన కూపన్‌ని ఉపయోగించుకుని మీ తీర్పు తెలియజెయ్యవచ్చు).

ఎక్కువమంది పాఠకులు తీసుకున్న నిర్ణయమే 'అంతిమ' తీర్పు అవుతుంది. ఫైనల్‌గా వచ్చిన కథల ప్రచురణ ఈ వారంనుంచే ఆరంభమవుతుంది. వరసగా చదివి మీ అభిప్రాయం తెలియజెయ్యగోర్తాము. (మా అవసరం వరప్రక్రమాన్ని దృష్టిలో వుంచుకోవలసిన లేదు).

వారం వారం కథలకు పేరు మాత్రమే ప్రచురిస్తాము. మీ తీర్పు తర్వాత బహుమతితోపాటు రచయిత వివరాలు ప్రచురిస్తాము.

మంచి కథలను ఎన్నుకోవడంలో సహకరించాలని పాఠకులకు విజ్ఞప్తి.

—ఎడిటర్



**అల్లుడు**

మీ అమ్మాయికి పది ఎకరాల పొలం ఇచ్చి ఘనంగా పెళ్ళి చేశారుగా. ఇంతకూ మీ అల్లుడుగారు ఏం చేస్తున్నారండీ?

ఆ పదెకరాలు అమ్ముకుని తింటున్నాడు.

ఆ??

పద్మశ్రీ (మాణిక్యారం)

న్న నాన్నతో అంది అత్తయ్య.

"ఒరే సీత ఎలాగూ పోయింది. ఇక ముగ్గురు ఆడపిల్లలు. నువ్వు మళ్ళీ మామూలు మనిషవ్వాలంటే పెళ్ళి చేసుకోరా తమ్ముడూ"

"ఇంకా సీత పోయి పట్టుమని పదిరోజులవలేదు" నాన్న శంక.

"ఈ దినాల్లో చేసుకోవాలి. అయినా...."

మళ్ళీ అదే మాట.

గుండెల్లో గునపంలా మళ్ళీ అదేమాట.

ప్రేక్షకురాలులా చూస్తూ వుండిపోయాను. నాన్నకు మళ్ళీ పెళ్ళయింది. ఆ కొత్తావిడ నన్ను దగ్గరకు తీసుకోబోయింది. శరీరంమీద గొంగళి పురుగు పాకినట్టనిపించింది.

ఆవిడ రాకతో నా స్నేహం మరీ ఎక్కువయింది సరళతో.

సరళ మా అక్క లేదు. మా అమ్మ చెల్లెలు ఆహా మా అమ్మే..

రోజులు గడిచిపోతున్నాయి.

నేను స్కూల్లో చేరాను.

అక్కలిద్దరూ స్కూలు మానేసారు.

ఎప్పుడూ వాళ్ళకొక్కటే కాలక్షేపం. కజ్జాలు. పెట్టుకోవడం.

స్కూలునుంచి వచ్చిన నాకు హఠాత్తుగా తెలిసింది. సరళ పెళ్ళి.

నాకు కోపం వచ్చింది. నాకు చెప్పకుండా చేసుకుంటోందా?

"పిచ్చిమొద్దా. నాకుమాత్రం తెలుసా? నేనాయన్ని చూడనైనా చూడలేదు"

బ్రహ్మాండంగా జరిగింది పెళ్ళి.

నల్ల తుమ్మచెట్టు ప్రక్కన నిండుగా పూచిన వంది వర్ధనంలా సరళ.

అయినా సరళ సంతోషంగానే వుంది.

నేనడిగాను "నీకు అతనంటే ఇష్టమా?"

దిగులుగా నవ్వి అంది సరళ.

"మన ఇష్టాఇష్టాలతో పనేమిటమ్మా. ఏది దొరికితే అది తినాలి. ఏదిస్తే అది కట్టాలి. ఎవడు తాళి కట్టినా తలొంచాలి"

సరళ బుగ్గ మీద జారిన ఆ వెచ్చటి నీటి చుక్క మాటలకందని ఎన్నో కథలు చెప్పాయి.

"ఏమో సరళక్కా అతను ఎనుబోతునెక్కే యముడిలా వున్నాడు" అన్నాను.

"అమ్మ పిల్లా. చదువు వంట బడుతోంది"

ఆరోజే సరళ నన్ను వంటరిదాన్ని చేసి వెళ్ళిపోయింది. మరొక్కసారి నేను నేనుగా మిగిలిపోయాను. నిరాధారంగా మూడునెలలు గడిచిపోయింది.

స్కూలు నుంచి తిరిగివచ్చి సంచి బల్ల మీద పెడుతుంటే ఇంటి ముందు కలకలం.

గబుక్కున బయటికి వచ్చాను.

సరళ.

అదేమిటి. నలుగురు పట్టుకుని దింపుతున్నారు.

గొల్లుమని ఏడుపులు.

దగ్గరగా వెళ్ళాను. జీవంలేని కళ్ళతో సరళ.

"సరళా! సరళా! ఏమిటిలా అయిపోయావ్"

వివశురాలై ఆమెమీద పడిపోయాను.

"ఇంకా ఎక్కడుందమ్మా సరళ! మనని విడిచి పెట్టి వెళ్ళిపోయిందమ్మా" ఉప్పొంగిన ఏరైంది నా గుండె. పొగిలి పొగిలి ఏడ్చాను.

రాత్రయింది.

సరళ తల్లిదండ్రీ వున్నారు దగ్గరగా. మిగిలిన వాళ్ళు దూరంగా కూర్చున్నారు.

"ఉదయాన్నే తీసేయాలి. మిగిలిన కార్యక్రమాలు" ఎవరో విసుగ్గా అన్నారు. నిద్రలేదు పాపం జాగారం, శవ జాగారం.

ఆ నిశ్శబ్ద నిశీధిలో నా గొంతే నాకు వినబడుతోంది.

ఉదయాన్నే సరళ బాడీ శ్మశానానికి తీసుకుపోబడింది.

ఇప్పుడు సరళ హఠాత్తుగా లేస్తే లేచి "చెల్లీ" అని నన్ను పిలిస్తే

పేరాశ! నేను చదివిన పద్యం గుర్తుకొచ్చింది.

"ఎన్నో ఏళ్ళు గతించి పోయినవి. కానీ ఈ శ్మశాన స్థలికి కన్నులు మోడ్చిన మంద భాగ్యుడొక్కడైన్ లేచి రారెక్కడో!"

సరళ చలనంలేని పయనం సాగించింది. కన్నతల్లి కన్నీటికి పాషాణములే కరిగాయి. పోయిన సరళ కరగలేదు. తిరిగిరాలేదు.

విచిత్రం. ఆ సాయంత్రం పోలీసులు వచ్చారు.

ఎనుబోతు లాంటి సరళ మొగుడు బొందుమల్లె పూదలాంటి సరళను కూకటి వేళ్ళతో తినేసినట్లు తినేశాడుట. చంపేసాడుట. అప్పుడు తెలిసింది ఇంకో విషయం. నాన్నకు అంతా ఆడపిల్లలే. అందుకే అమ్మంటే ద్వేషమట.

నాకు దుఃఖం, కోపమూ, కసి కలగాపులకంగా వచ్చాయి.

సరళ నిజంగా సరళమైనదే. తియ్యటి పలుకూ, అమృత హృదయం. ఆ దున్నపోతుకి సరళవల్ల కలిగిన నష్టమేమిటి?

ఆ సాయంత్రం సరళను కాల్చిన చోటుకు వెళ్ళారు పోలీసులు. నాకున్న ఆత్మీయురాలు, ఒకే ఒక్క ఆత్మీయురాలు అక్కడ పంచభూతాలతో కలసిపోయింది.

దూరంగా వాళ్ళను నేనూ అనుసరించాను.


పోలీసులు సరళ తాలూకు ధూళి పొట్లాలలో కట్టుకుంటున్నారు. పని పూర్తయిన తరువాత ఫ్యాక్టరీ నుంచి షిఫ్ట్ అయిన తరువాత వెళ్ళిపోయే వర్కర్స్‌లా నిర్వికారంగా వెళ్ళిపోయారు.

చీకటి పడుతోంది.

నిటలాక్షుడు పిశాచాలతో కలిపి గజ్జెకట్టి ఆడుతూ ఈ రంగస్థలంలో భీరువులు, సరళ స్వభావులు భయంతో చస్తూ వుంటారా? చచ్చిన తరువాత మళ్ళీ మళ్ళీ!

చీకట్లు చిక్కబడుతూ వుండగా ఇంటికి బయలుదేరాను.

తాటితోపులో ఏదో కదలిక. కొన్ని మాటలు కలగా పులగంగా.






**రాజేంద్ర ప్రసాద్**

"ఏదైనా టిపికల్ పాటయితే పాడేందుకు సిద్ధమే. అయినా నూటికి 200 శాతం పాటలకు న్యాయం చేకూర్చే బాలుగారుండగా, నేను పాడటం... నా వృత్తి కాదండోయ్!" అంటున్నాడు రాజేంద్రప్రసాద్.

హతోస్మి! వృత్తిలో ఏముంది? బాలుగారు నటించడంలేదా? అలాగే మన హీరోగారు ఆడపాదడపా పాడెయ్యొచ్చు.

—ఉమాహరి

"పోలీసు బాబులూ ఎక్కువ డబ్బు గుంజాలని కుక్కుర్తి పడ్డాడు నా కొడుకు. మామూలుగా చిన్నగా కొట్టాడు. అల్పాయుష్కురాలు ఆ సరళ చచ్చింది. మరీ అర్భకం... మీ కష్టం వుంచుకోం...

"ఎంతయినా ఇది మర్డర్ కేసు" పోలీసులు దబాయిస్తున్నారు.

"అయినా"

మళ్ళీ అవే మాటలు. ఫిరంగి గుళ్ళలా పిడుగుపాటుల్లా

ఆవేశం కట్టలు తెంచుకుంది. ఆ ఇద్దర్నీ అక్కడే పాతెయ్యాలి.

"ఒరే మీ ప్రాణాలు తీస్తా్రనా"అని వాళ్ళ మీద కురికాను., వెధవలు పారిపోయారు.

ఆ చీకట్లో ఇల్లు చేరుకున్నాను.

ఒకరి ఊపిరాగినా మరో ప్రాణి ఊపిరి పోసుకోవడం ఆగదు. ఎండుగడ్డిలా మనిషి మాడినా చిగురుటాకులా మరో మనిషి పుడుతూనే వుంటారు. జీవి శాశ్వతం కాకపోవచ్చు. జీవనం శాశ్వతం.

నాకు పెళ్ళిమాటలు జరుగుతున్నాయి.,

ఎవడో వచ్చి చూసి వెళ్లాడు. నా అభిప్రాయం ఎవరూ అడగలేదు.

కొన్నిరోజులు తరువాత పెళ్ళి హడావుడి. యాంత్రికంగా అంతా అయింది.

శాశ్వతంగా ఆ ఇంటితో నా సంబంధం తెగిపోయింది. చుట్టం చూపుగా ఎప్పుడో రావడం తప్ప.

నిర్లిప్తంగా రోజులు గడిచిపోతున్నాయి.

ఒకరోజు ఆయన నవ్వుతూ వచ్చారు.

"డియర్! ఈ రాత్రి మా ఆఫీసర్ వస్తున్నాడు. నా ఉద్యోగం ఆయన చేతుల్లో వుంది. ఆయనకు నీలాంటి నాజూకు విరజాజి పువ్విష్టం"

నాకు అర్థమయింది.

"ఛీ.. ఛీ" అవమానంతో, సిగ్గుతో, జుగుప్సతో ముడుచుకుపోయాను.

"ప్లీజ్. ఒక్కసారి నీ శరీరం నీది కాదనుకో. ఆయన చాలా సరసుడు. ఏం బాధ పెట్టడు. ఊరికే నలిపేసి వదిలేస్తాడు."

ఆఖ్ "ఎంత నిమ్నమైన ఆలోచన.

"ఊరికే ఒకసారి చూస్తాడు. పూర్తిగా బట్టలు లేకుండా నిన్ను"

ఏవో మాటలు ఒక యాభై ఏళ్ళ క్రితం రాతలో కాదు. మాటలతో కూడా అనని హేయమైన మాటలు.


"నేను చచ్చినా చేయను"

రెచ్చిపోయాడు. విరుచుకుపడ్డాడు, పేట్రేగాడు.

"ఛస్తేచావు ... ... ... " అదేమాట. మరోసారి విన్నాను.

ఆదే మాట — ఆడదాని ప్రాణానికి విలువేముంది.

అగ్నిపర్వతంలా బద్దలయింది నా గుండె. ఆ మాట విని విని. దృఢంగా అనుకున్నాను. ఇది నేను ఆఖరుసారి వినాలి. ఇంక ఎప్పుడూ వినను. . ✱



### ఆత్మశాంతి

"తండ్రి తద్దినం అన్చెప్పి శెలవ్ పెట్టి క్రికెట్ చూడ్డానికొచ్చావ్"? అరిచాడు మేనేజర్

"మానాన్నగార్కి క్రికెట్ పిచ్చి వుండేదండీ. తనకి స్టేడియంలోనే తద్దినం పెట్టమని పోతూపోతూ ఒట్టేయించుకున్నాడు. ఆయన ఆత్మశాంతి కోసం ఇలా... వచ్చాను సార్—"

???

—రీసు అనురాధ (తెనాలి)